నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023
HYDERABAD
పేజీలు : 16 PAGES









టాంక్‌బండ్ బతుకమ్మ ఘాట్‌లో బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులు

# పూల పరిమళం
# పుడమి సంబురం

లోపలి పేజీల్లో..

పుడమిపై పూల పుంత చెంతనే ఉన్నట్లు.. సద్దుల సంబురం.. అంబరాన్నంటింది. భాగ్యనగరం తీరొక్క పూల వనమైంది. ముచ్చటైన బతుకమ్మలతో వాకిళ్లన్నీ పూదోటలయ్యాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ.. ఆడబిడ్డల ఆట పాటలతో మార్మోగాయి. గ్రేటర్‌వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. తంగేడు, గునుగు, చేమంతి, తామర వంటి పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఆడపడుచులు ఆడిపాడారు. పోయిరా బతుకమ్మ ఉయ్యాలో.. మళ్లీ రా బతుకమ్మ ఉయ్యాలో అంటూ.. గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు.





## చేరికల వెల్లువ

బీఆర్ఎస్‌లోకి వలసల జోరు కొనసాగుతోంది. భోగారం, రాంపల్లిదాయర గ్రామాలకు చెందిన వివిధ పార్టీల శ్రేణులు ఆదివారం మంత్రి చామకూర మల్లారెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు.

లోపలి పేజీల్లో..